నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 31 జనవరి 2025
తెలంగాణ ప్రాంతీయం
పేజీలు 8

ఫిబ్రవరి 12 లోపు నీటి వనరుల ఆక్రమణలు

# గుర్తించి నివేదిక అందించాలి



- నీటి వనరుల ఆక్రమణ, భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్

2లో..

**ఖమ్మం, జనవరి30 (నినాదం న్యూస్) :** ఫిబ్రవరి 12 లోపు నీటి వనరుల ఆక్రమణలు గుర్తించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నీటి వనరుల ఆక్రమణ, భూసేకరణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు.





# అంగన్వాడీ కేంద్రాలు మరింత మెరుగ్గా నిర్వహించాలి

2లో..

- గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని రెగ్యులర్‌గా మానిటర్ చేయాలి
- ప్రీ స్కూల్ లో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి
- మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**ఖమ్మం, జనవరి 30(నినాదం న్యూస్) :** జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను మరింత మెరుగ్గా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో మహిళా, శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పోషణ అభియాన్, ప్రీ స్కూల్ నిర్వహణ, అంగన్వాడీ కేంద్రాల పనితీరు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, లబ్ధిదారుల వివరాలు, అనీమియా నివారణ మొదలగు వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకొని ఖమ్మం అర్బన్, రూరల్, తిరుమలాయపాలెం, మధిర, కామేపల్లి, కల్లూరు, సత్తుపల్లి సిడిపిఓలు, సంబంధిత అధికారులతో సమీక్షించారు.

2లో..

# కరకగూడెం ఏజెన్సీలో ఆడపులి సంచారం

- గుర్తించిన అటవీశాఖ అధికారులు
- పులికి ప్రమాదం తలపెట్టవద్దని హెచ్చరిక



**మణుగూరు జనవరి 30( నినాదం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో కరకగూడెం ఏజెన్సీ ప్రాంతాల్లో మళ్ళీ ఆడపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు. గత వారం రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం ములుగు జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో పిల్లలతో కూడిన ఆడపిల్ల సంచరిస్తున్నట్లు సీసీ కెమెరాలు ద్వారా అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు. కరకగూడెం ఏజెన్సీ ప్రాంతంలో సంచరించే పులి కి ఎవరైనా ప్రమాదం తల పెట్టే అవకాశం ఉందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అడివిశాఖ ఉన్నత అధికారి మున్షిద్ అలీ ప్రకటన విడుదల చేశారు.

# జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళి

2లో..





# కూల్చిన చోటే మళ్లీ నిర్మాణాలు నస్పూర్‌లో.. ఆగని అక్రమణలు

నస్పూర్ పట్టణంలో ప్రభుత్వ స్థలంలో జోరుగా అక్రమాలు కొనసాగు తున్నాయి. పలుమార్లు కూల్చివేతలు చేపట్టిన కబ్జాదారులు తమ పని చేసుకుంటూ పోతున్నారు. కూల్చివేసిన నిర్మాణాల స్థానంలోనే నూతన కట్టడాలు చేపడుతూ కోట్ల విలువైన స్థలాలను అన్యాక్రాంతం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడటంలో అధికారులునిర్లక్ష్యం వీడటం లేదు. నస్పూర్ పట్టణంలోని జాతీయ రహదారి 63 అనుకొని పోలీస్ స్టేషన్ పక్కన ప్రభుత్వం స్థలం సర్వే నం.64లో గతంలో ప్రహరీ ఏర్పాటు చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు స్పందించి కూల్చివేశారు. కూల్చి వేసిన ప్రదేశంలో బుధవారం రాత్రికి రాత్రి మళ్లీ ప్రహరీ నిర్మించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ స్థలాల చుట్టూరా కంచెలు ఏర్పాటు చేసి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. కలెక్టర్ కార్యాలయం సమీపంలో.. సర్వే నెంబర్ 64 లో ఏర్పాటు చేసిన ప్రహరీ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉంది. జాతీయ రహదారికి అనుకోని దర్జాగా ప్రహరీ ఏర్పాటు చేయడం, నిత్యం జిల్లా ఉన్నతాధికారులు రాకపోకలు సాగించే ప్రదేశంలో ప్రహరీ ఏర్పాటు చేయడం చర్చనీయాంశమైంది. అక్రమ కట్టడం తొలగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మంచిర్యాల ప్రతినిధి, (నినాదం న్యూస్):

# అంగన్వాడీ కేంద్రాలు మరింత మెరుగ్గా నిర్వహించాలి

**8445- సమీక్షించిన అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ఖమ్మం, జనవరి 30(నినాదం న్యూస్ ):** జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను మరింత మెరుగ్గా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో మహిళా, శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పోషణ అభియాన్, ప్రీ స్కూల్ నిర్వహణ, అంగన్వాడీ కేంద్రాల పనితీరు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, లబ్ధిదారుల వివరాలు, అనీమియా నివారణ మొదలగు వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకొని ఖమ్మం అర్బన్, రూరల్, తిరుమలాయపాలెం, మధిర, కామేపల్లి, కల్లూరు, సత్తుపల్లి సిడిపిఓలు, సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో సంక్షేమ శాఖ పరిధిలో తక్కువ పని తీరు ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంగన్వాడీ టీచర్ల హాజరు, పనితీరును రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకుంటున్నారా లేదా ఐరన్ మాత్రలు వేసుకుంటున్నారా అనే అంశంపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, గర్భిణీ మహిళలకు సంబంధించి ప్రతి అంశాన్ని ట్రాక్ చేసుకునేలా అంగన్వాడీ కేంద్రాల వద్ద వ్యవస్థ ఏర్పాటు చేయాలని, గర్భిణుల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, చెక్ అప్ సకాలంలో జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు.ప్రీ స్కూల్లో పిల్లల అటెండెన్స్ తగ్గకుండా చూసుకోవాలని, పిల్లల ఎదుగుదలను వంద శాతం మానిటరింగ్ చేయాలని, పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ సరఫరా అయ్యే విధంగా చూడాలని, గుడ్లు, బాలామృతం ప్లస్ కు ఎటువంటి లోటు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

పోషణ లోపంతో ఎత్తు తక్కువ, బరువు తక్కువ గల పిల్లలను గుర్తించాలని, వారి కోసం నిర్దేశించిన సూపర్వైజ్డ్ సప్లిమెంట్ ఫీడింగ్ చేస్తూ, ఆ కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సకాలంలో ఓపెన్ చేయాలని, న్యూట్రిషన్, పిల్లలకు సంబంధించి వాస్తవిక పరిస్థితులు రిపోర్ట్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో నూతనంగా మంజూరు చేసిన టాయిలెట్స్, ఇతర మౌళిక వసతుల కల్పన, మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు.


ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సీడీపీఓ లు, ఏసిడీపీఓలు, డిఎంసి డిహెచ్ఇడబ్ల్యు ఎస్డీ. సమ్రిన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళి

**చౌటుప్పల్ జనవరి 30(నినాదం న్యూస్) :** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం ప్రధాన కార్యదర్శి నల్ల నరసింహ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ పదో వార్డు మాజీ కౌన్సిలర్ బొడిగె బాలకృష్ణ గౌడ్ సీతారామ దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్, ఐ ఎన్ టి యు సి మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్ ఐ ఎన్ టి యు సి మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వర్కాల రాము సాతిరి రమేష్ ఎస్కే అమీర్ తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అస్సాం డిప్యూటీ స్పీకర్‌కు స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు

**-మండల అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి యువ నాయకులు డాక్టర్ వైభవరెడ్డి**



**చేవెళ్ల జనవరి 30(నినాదం న్యూస్) :** అస్సాం డిప్యూటీ స్పీకర్ నుమల్ మోమిన్ గారికి,చేవెళ్ల మండల అధ్యక్షుడు అతేల్లి అనంతరెడ్డి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. గురువారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ కేంద్రం మీదుగా కర్ణాటక వెళ్తున్న అస్సాం డిప్యూటీ స్పీకర్ నుమల్ మోమిన్ గారిని చేవెళ్ల బిజెపి శ్రేణులు స్వాగతం పలికారు. అనంతరం పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.చేవెళ్ల విశ్రాంతి భవనంలో సమయం కేటాయించి స్థానిక రాజకీయ స్థితిగతుల చర్చించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గణేష్ మచ్చేందర్ రెడ్డి అభిషేక్ రెడ్డి వెంకటేష్, గణేష్, మధుకర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి త్రినేత్ర, ప్రశాంత్ రెడ్డి, కరుణాకర్ బీరప్ప భార్గవ్ రెడ్డి జయసింహ పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 లోపు నీటి వనరుల ఆక్రమణలు గుర్తించి నివేదిక అందించాలి

**ఖమ్మం, జనవరి 30(నినాదం న్యూస్) :** ఫిబ్రవరి 12 లోపు నీటి వనరుల ఆక్రమణలు గుర్తించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నీటి వనరుల ఆక్రమణ, భూసేకరణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి 45 మీటర్లకు ఒక విభాగంగా పరిగణించి వాల్ నిర్మించడానికి ఒక బే యూనిట్ అంటారని, మొత్తం 17 కిలో మీటర్ల స్ట్రెచ్ లో 345 పైగా బే యూనిట్ లుగా నిర్మించాల్సి ఉంటుందని, వీటిలో 8.5 కిలో మీటర్ వరకు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, మిగిలిన పట్టా భూమి సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.

మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ముందు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములలో పనులు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. వాల్ నిర్మాణానికి అవసరమైన పట్టా భూముల సేకరణకు పట్టాదారు వారీగా మ్యాపింగ్ చేసి వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.

పట్టాదారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ భూ సేకరణ వేగవంతంగా జరిగేలా చూడాలని, రాబోయే 15 రోజులలో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. భూమి అప్పగించే కొద్ది భూ సార పరీక్షలు చేసి వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని, అవసరమైతే అదనపు బృందాలను రంగంలోకి దింపి పనులు యుద్ధ ప్రాతిపదికన చేసి జూలై వరకు రెటైనింగ్ వాల్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని నీటి వనరుల వద్ద ఆక్రమణకు గురైన భూముల వివరాలను రెవెన్యూ మ్యాప్, నీటిపారుదల మ్యాప్, టౌన్ ప్లానింగ్ రికార్డులను పరిశీలించి సమన్వయంతో గుర్తించి ఫిబ్రవరి 12 లోపు వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఇరిగేషన్, రెవిన్యూ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరకగూడెం ఏజెన్సీలో ఆడపులి సంచారం

**మణుగూరు జనవరి 30( నినాదం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో కరకగూడెం ఏజెన్సీ ప్రాంతాల్లో మళ్ళీ ఆడపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు. గత వారం రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం ములుగు జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో పిల్లలతో కూడిన ఆడపిల్ల సంచరిస్తున్నట్లు సీసీ కెమెరాలు ద్వారా అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు. కరకగూడెం ఏజెన్సీ ప్రాంతంలో సంచరించే పులి కి ఎవరైనా ప్రమాదం తల పెట్టే అవకాశం ఉందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అడివిశాఖ ఉన్నత అధికారి మున్షిద్ అలీ ప్రకటన విడుదల చేశారు. ఈ ఆడ పులి మగపులి మహారాష్ట్ర అడవుల నుంచి చత్తీస్గడ్ అడవుల ద్వారా తెలంగాణ సరిహద్దు ప్రాంత అడవుల్లోకి ప్రవేశించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆడపులి ఇటీవలే ప్రసవించినట్టు పులి ఆకారం బట్టి వివరాలు వెల్లడించారు. ఆడపులి చాలా బలహీనంగా సంచరిస్తుండని దానికి తోడుగా మగ పులి కూడా సంచరించడం ఏజెన్సీ ప్రాంతాల వాసులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. పులి తన పిల్లలను అటవీ ప్రాంతంలో ఒక దగ్గర నుంచి మరో దగ్గరికి మార్చుకుంటూ సంచరిస్తూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తన పిల్లలను కాపాడుకునేందుకు పులి ఎంత త్యాగానికైనా పాల్పడే అవకాశం ఉంటుందని దీనిని ప్రజలు గుర్తించి పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. మగ పులి నుంచి వచ్చే ప్రమాదాన్ని ఆడపులి గమనించి తన బిడ్డలను కాపాడుకుంటూ కొంతకాలం వరకు మగ పులికి దూరంగా జీవిస్తుందని వారు పేర్కొన్నారు. పిల్లలతో ఉన్న పులి తన బిడ్డలకు పాలిస్తూ తీవ్ర ఆకలితో ఉంటుందని పులి అధిక కోపంతో గాండ్రిస్తూ ఉంటుందని వారు పేర్కొన్నారు. అటవీ ప్రాంతాలకు వెళ్లి గొర్రెలు కాపర్లు, పశువులు కాపర్లు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని లేదంటే ప్రమాదం జరిగే అవకాశం ఉన్నట్లు అడివిశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఒకరిద్దరు కలిసి అడవిలోకి సంచరించొద్దని అడవికి వెళ్లాల్సి వస్తే పది మందితో కలిసి వెళ్లి పులి బారిన పడకుండా క్షేమంగా తిరిగి రావాలని వారు పేర్కొన్నారు. పులి సంచారంతో ఏజెన్సీ ప్రాంతాల గ్రామాలైన రంగాపురం దామరతోగు కరకగూడెం గొల్లగూడెం అనంతరం గొడుగుబండ పద్మాపురం చిరుమల రాయనపేట తదితర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆడపిల్లని అనుసరిస్తూమగ పులి కూడా తీవ్రంగా చంచరిస్తూ పులి పిల్లలకు ప్రమాదం తలపట్టే యోచనలో మగపులి సంచరిస్తుందని వారు తెలిపారు. మగ పులి నుంచి తమ పిల్లల్ని కాపాడుకునేందుకు ఆడ పులి అనేక ప్రాంతాల్లో తన పిల్లల్ని దాచిపెట్టుకొని తన పిల్లలను కాపాడుకుంటుందని పేర్కొన్నారు. ఈ సంఘర్షణలో మనుషులకి పశువులకి ప్రమాదం తలపెట్టే అవకాశం ఉన్నట్లు ముందుగానే హెచ్చరికలు జారీ చేశారు.

**జంతువులను వేటాడే విద్యుత్ తీగలను తొలగించిన అటవీ శాఖ అధికారులు..**

కరకగూడెం మండలం కలవల గ్రామంలో అటవీ ప్రాంతంలో జంతువులు వేటాడే స్మగ్లర్ను అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలను అమర్చి అటవీ జంతువులను వేటాడేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గురువారం కలవల్లాగారం ఏజెన్సీ ప్రాంతంలో జంతువులకు వేటాడే విద్యుత్తు తీగలను గుర్తించి వాటిని సమర్థవంతంగా తీగలను తొలగించారు. సమాచారం తెలుసుకున్న జంతు వేటగాళ్లు సమీప ప్రాంతంలో లేకుండా పారిపోయినట్లు సమాచారం. విద్యుత్తు తీగల వల్ల మనుషులకి జంతువులకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నట్లు అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

# సమస్యలు పరిష్కారం కోసం.. బోర్డు అధికారులతో ఎంపీ, ఎమ్మెల్యే సమావేశం






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి30,(నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజక వర్గం పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కంటోన్మెంట్ బోర్డ్ అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎన్ వి నంజుందేశ్వరతో బొల్లారం లోని కార్యాలయం లో సమావేశమయ్యారు. ఈ సమావేశం లో కంటోన్మెంట్ సర్వీస్ ఛార్జులు, మౌలిక సదుపాయాల కల్పన, రోడ్డు విస్తరణ పనులు డిఫెన్స్ లాండ్స్ బదలు ప్రక్రియ లో రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన 300 కోట్లకు సంబంధించి వాటి పనుల గురించి చర్చించారు. అదేవిధంగా కొన్ని టెంపుల్స్ లో ఎంట్రీ ఇవ్వకపోవడం సంబంధించిన విషయాలు పూర్తిస్థాయిలో మాట్లాడడం జరిగింది. అలాగే ఎలవెటెడ్ కారిడార్ లో బాగంగా మెట్రో పొడిగింపు (జూబ్లీ బస్టాండ్ నుండి శామీర్ పేట్ వరకు) అలాగే (సికింద్రాబాద్ ప్యారడైజ్ నుండి మేడ్చల్ వరకు) జరిగే పనుల పైన మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్ , కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షురాలు నర్మదా మల్లికార్జున ఇతర నాయకులు ఉన్నారు.

# హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్



**చౌటుప్పల్,జనవరి30(నినాదంన్యూస్):** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని పలువురు బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గాంధీ విగ్రహానికి పత్రాలు ఇచ్చి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి డిక్లరేషన్ల పేరుతో ప్రకటించిన 6 గ్యారంటీలను 420 హామీలను సంవత్సరం తిరిగేలోపు అమలు చేస్తామని చెప్పి అధికారం చేపట్టి 420 రోజులు గడుస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. విద్యార్థులకు , నిరుద్యోగులకు అన్ని వర్గాలకు ఇచ్చిన గ్యారంటీలను, ప్రకటించిన హామీలను అమలు చేయకుండా విస్మరించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శించారు. ఈకార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, చిన్నం బాలరాజు కురుమ, గుండెబోయిన వెంకటేష్‌యాదవ్, ఊడుగు మల్లేషంగౌడ్, కొత్త పర్వతాలు యాదవ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్,మండలయువత అధ్యక్షులు ఎమ్ ఎన్ గౌడ్,గంగదేవి రమేష్‌బాబు, చెవగోని మహేష్‌గౌడ్, కల్లెం శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి,యోగ యోగా నందం చంద్ పాషా, శివ గౌడ్, నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి నెల ఆఖరిలోగా పనులు పూర్తి చేస్తాం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 30(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలో నిర్మిస్తున్న 132/33 కె.వి విద్యుత్ ఉపకేంద్ర పనులు ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేస్తామని ట్రాన్స్కో సిఎండి వరుణ్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన 132/33 కె.వి విద్యుత్ కేంద్రం పనులను పరిశీలించారు. నిర్మాణం పనులపై అధికారులతో చర్చించారు. విద్యుత్ కేంద్రంలో పలు శాఖల పనితీరును పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో వేగం పెంచి ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు నాలుగు బృందాలు నిర్మాణం పనుల్లో పాల్గొంటాయని, ఫిబ్రవరి నెల ఆఖరిలోగా పనులు పూర్తవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈస్గాం నుంచి విద్యుత్ సరఫరా అవుతుందని, ఈ విద్యుత్ లైన్ లో మధ్యలో అడవులు ఉండడంతో చినుకులు పడినా, పెను గాలి వీచినా కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడి వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విద్యుత్ ఉపకేంద్రం పూర్తయితే దీని కింద 8 విద్యుత్ ఉప కేంద్రాలకు నిరాటంకంగా విద్యుత్ సరఫరా అవుతుందని, విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉండదని ఆయన అన్నారు. అనంతరం సీఎండీ వరుణ్ రెడ్డి, ఏస్ఈలు నూతనంగా నిర్మిస్తున్న విద్యుత్ ఉప కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అశోక్ (సీఈ ఆపరేషన్), సంపత్ రెడ్డి (డిఈ టెక్నికల్ టు సిఎండి), వీరేశా (ఎస్ఈ ఆపరేషన్), పి. వెంకటేశ్వరరావు (ఎస్ఈ టీజీ ట్రాన్స్కో), ఏ. రవికుమార్ (ఈఈ టీజీ ట్రాన్స్కో), సిహెచ్. విజయ ప్రతాప్ (ఈఈ సివిల్ టిజి ట్రాన్స్కో), సి. నాగరాజు (డిఈ ఆపరేషన్), ఏడీఈలు బి. లక్ష్మీనారాయణ (ట్రాన్స్కో), రాజేశ్వర్ (ఎమ్మార్టీ), శ్రీనివాస్ (ఆపరేషన్), ఏఈలు ప్రేమ్ కుమార్, సాయికిరణ్, శ్రీకాంత్, సంతోష్, అంజన్ కుమార్, సబ్ ఇంజనీర్ అజయ్ కుమార్, ఫోర్ మాన్ నర్సింగ్ రావు, కౌటాల సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుప్తనిధుల ముఠా అరెస్టు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 30(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలములోని ఏటిగూడ గ్రామంలో గుప్త నిధులు వెలికి తీసేందుకు క్షుద్ర పూజల కోసం చనిపోయిన శవాన్ని సమాధి నుంచి తీసి, అవయవాలు దొంగలించిన ఐదుగురు వ్యక్తులపైన కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు సీఐ ఎం. రమేష్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆయన విలేకరు సమావేశంలో వెల్లడించారు.ఈనెల 16న ఎర్ణిగా చిన్నన్న అనారోగ్యంతో మృతి చెందాడు. కుల ఆచారం ప్రకారము కుటుంబీకులు శవాన్ని గ్రామా శివారులోని వారి పత్తి చేనులో తేదీ 17న ఉదయం పూడ్చి పెట్టారు. ఈ నెల 29న ఉదయం అందాజ 6 గంటల ప్రాంతంలో మృతుని పెద్ద కుమారుడు రాజేష్, అతని స్నేహితుడు శ్రీను కలిసి కాలకృత్యాలు తీసుకొనుటకు పత్తి చేను వైపు వెళ్లారు. తమతండ్రిని పూడ్చిపెట్టిన సమాధి నుండి దుర్వాసన వస్తుండటంతో ఇద్దరు కలిసి వెళ్లి చూడగా శవం పూడ్చిపెట్టిన సమాధిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తవ్వి, శవం యొక్క అవయవాలను తీసుకెళ్లి, సమాధిని పూడ్చకుండా వెళ్లినట్లు గమనించారు. ఈ విషయాన్ని ఇంటివారికి బంధువులకు తెలిపారు. అందరూ కలిసి అక్కడికి వెళ్ళి చూడగా సమాధిలోని శవం చేతులు కోసి వున్నట్లు గమనించారు. ఈ విషయంపై కుటుంబీకులు ఆరా తీయగా గత కొన్ని రోజుల నుండి వారి గ్రామానికి చెందిన గేడం రావుజీ ఏ రాహెూజి ఇంటికి కొత్త వ్యక్తులు కార్లలో వచ్చి పోతున్నారనే అనుమానంతో మృతుని భార్య కళాబాయి గ్రామానికి చెందిన కొందరి పై 29న బెజ్జూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. కేసు న్దర్యాప్తు లో భాగంగా గురువారం బెజ్జూర్ ఎస్సై ప్రవీణ్ కుశ్నపల్లి గ్రామా శివారులో వాహనాలు తనిఖీ చేస్తు%శీ%డగా ఒక కారులో అయిదుగురు కొత్త వ్యక్తులు ఉన్నట్లు గమనించారు. అనుమానముతో వారిని విచారించగా ఈ కేసుతో సంబంధం ఉన్న వ్యక్తులుగా గుర్తించారు. బెజ్జూరు మండలం గొల్లవాడ గ్రామానికి చెందిన ఇనుగుర్తి రమేష్, కరీంనగర్ జిల్లా రాంనగర్ కు చెందిన కాసారపు పరమేశ్వర్, బెజ్జూరు మండలం గబ్బాయి గ్రామానికి చెందిన ఆత్రం శంకర్, ఏటిగూడా గ్రామానికి చెందిన గేడం రావుజీ, కరీంనగర్ జిల్లా రామడుగు మండలం కొక్కెరకుంట గ్రామానికి చెందిన గొల్లే రాజు లను పట్టుకొని విచారించగా గుప్త నిధులు తవ్వడానికి క్షుద్ర పూజల కోసం సమాధి తవ్వి శవంలోని ఐదు బొక్కలు తీసుకున్నామని వారు నేరం ఒప్పుకున్నట్లు సిఐ తెలిపారు. ఐదుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు సిఐ రమేష్ తెలిపారు.

## హైటెక్ మోటార్స్ షోరూమ్‌లో హీరో డేస్టిని125 -వాహనాన్ని ప్రారంభించిన సీఐ మన్మధకుమార్



**చౌటుప్పల్,జనవరి30 (నినాదంన్యూస్):** చౌటుప్పల్ మున్సిపల్ సంద్రంలోని హైటెక్ మోటార్స్ షోరూమ్‌లో నూతనంగా వెలువడిన హీరో డేస్టిని 125 స్కూటర్ చౌటుపల్ సీఐ మన్మధ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందరంగా ఆయన మాట్లాడుతూ.. ఇట్టి ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం షోరూం యజమాని బొంగు రాజుగౌడ్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఉన్నస్కూటర్ రంగంలో సరికొత్త హంగులతో వాహనదారులు అనుకున్న అన్నిరకాల న్కెపుణాలతో సూటర్స్ అన్నిరంగాల్లో ఇప్పటిదాకా అగ్రగామిగా అన్నిమోడల్స్ దీటుగా హీరో డెస్టిని 125 అందుబాటులో ఉనదని తెలిపారు. ఈ కారక్రమంలో ఎస్సీసెల్ బ్లాక్ కాంగ్రెస్ అధక్షులు ఊదరి నరసింహ, బార్ అసోసియేషన్ అధక్షులు ఉఊడుగు శ్రీనివాస్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,గుండెగోని లింగసామి గౌడ్, ఉష్కాగుల శ్రీనివాస్, చెరుకు సత్యనారాయణ తదితర షోరూం బృందం పాల్గొనారు.

## మాజీ సర్పంచ్ ఇంట్లో దొంగతనం...

### -ఐదు తులాల బంగారం చోరీ...

### -శ్రీమన్నారాయణ కాలనీలో జరిగిన సంఘటన

**కోదాడ,జనవరి 30 (నినాదం న్యూస్):** ఐదు తులాల బంగారం చోరీ అయిన సంఘటన కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీకి చెందిన తాళ్లపాక హైమావతి ఆకుపాముల గ్రామ సర్పంచ్ గా పనిచేశారు. ప్రస్తుతం పట్టణంలో ఫ్యాన్సీ స్టోర్ దుకాణం నడుపుతూ జీవనం సాగించేది. వాళ్ల సొంత గ్రామం మునగాల మండలం ఆకుపాముల గ్రామానికి వారం రోజుల క్రితం వెళ్ళగా మంగళవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు ఇంటిలోకి చొరబడి కబోర్డ్స్ తలుపులు పగలగొట్టి ఉండడంతో చుట్టుపక్కల వారు చూసి ఆమెకు సమాచారం అందించారు. వచ్చి చూడగానే దొంగతనం జరిగినట్లుగా గుర్తించి ఇంట్లో ఉన్న రెండున్నర తులాల తాడు, తులం గొలుసు, రెండు రింగుల జతలు, పదివేల రూపాయల నగదు, చిన్నపిల్లల రింగ్స్ 4,నాలుగు జతల చేవికొమ్ములు 10000 నగదు దొంగలించారు.

## భాజపా అభ్యర్థులను గెలిపించండి -

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 30(నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలను భాజపా అభ్యర్థులుగా ప్రకటించిన తర్వాత తొలి సారి జిల్లాకు వచ్చిన సందర్భంగా ఈ సమావేశం నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని, ఫిబ్రవరి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి పట్టభద్రుడైన ఓటరు మరియు ఉపాధ్యాయ ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో పూర్తిగా విఫలమైందని, శాసనమండలిలో ప్రశ్నించే గొంతులకు అవకాశం ఇవ్వాలని తద్వారా సమర్థవంతమైన ప్రతిపక్షాన్ని నిలబెట్టినవారవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు డా. కొత్తపల్లి శ్రీనివాస్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం, సీనియర్ నాయకులు అరిగెల నాగేశ్వర్ రావు, కొట్నాక విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, కృష్ణకుమారి, సుదర్శన్ గౌడ్, వివిధ మండలాల భాజపా అధ్యక్షులు, భాజపా నాయకులు పాల్గొన్నారు.

# ఉత్కంఠగా సాగుతున్న పోలీసు క్రీడా పోటీలు

**కరీంనగర్, జనవరి 30(నినాదం న్యూస్ ):** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు మంగళవారంనాడు అట్టహాసంగా ప్రారంభమయిన మూడవ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడాపోటీలు ఎంతో ఉత్కంఠగా , ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. క్రీడాకారులు వారి వారి క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ముందుకు సాగుతున్నారు. గురువారంనాడు జరిగిన క్రీడంశాలు బాక్సింగ్ , కరాటే , 10 కి మీ క్రాస్ కంట్రీ , టేబుల్ టెన్నిస్ , ఇండియన్ మేడ్ సైకిల్ రోడ్ రేస్ విత్ అవుట్ గేర్ 40 కి.మీ. పురుషులు విభాగం, ఇండియన్ మేడ్ సైకిల్ రోడ్ రేస్ విత్ గేర్40 కి.మీ. పురుషులు విభాగం, ఆర్చరీ 50 మీటర్లు, 70 మీటర్లు విభాగం పురుషులు , స్విమ్మింగ్ 200 మీటర్ల ఫ్రీ స్టైల్ , స్విమ్మింగ్ 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ , స్విమ్మింగ్



100 మీ. బ్రెస్ట్ స్ట్రోక్ , పురుషుల యోగ 18-28 సంవత్సరాల విభాగం, 28 - 35 సంవత్సరాల విభాగం, 35 - 45 సంవత్సరాల విభాగం, 45 - 55 సంవత్సరాల విభాగాల్లో క్రీడలు జరిగాయి. ఈ రోజు జరిగిన క్రీడాంశాలలో మొత్తంగా వివిధ విభాగాల్లో పాల్గొన్న పలుజోన్ ల క్రీడాకారులకుగాను 31 బంగారు , 28 వెండి , 33 కాంస్యమొత్తంగా 92 మెడల్స్ గెలుచుకోగా వాటిని గురువారంనాడు నిర్వహించిన మెడల్ సెర్మనీ కార్యక్రమంలో విజేతలకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్టీజోన్ -%×% ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ బజాజ్ ఎలక్ట్రానిక్స్ కేటగిరీ హెడ్ ఎం.డి. రమీజ్ హాజరై విజేతలకు పతకాలతో పాటు ప్రశంసా పత్రాలు అందించారు.

# వాసవీ వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వాసవి క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు నార్ల అర్చన ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం పట్టణంలోని మేధా హాస్పిటల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా పలువురు రక్తదానం చేసి శిబిరాన్ని విజయవంతం చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రీజనల్ చైర్మన్ అయిత రమాదేవి జోనల్ చైర్మన్ శైలజ బ్లడ్ డొనేషన్ ఇంచార్జ్ డాక్టర్ ముక్క శ్రీనివాస్, పవిత్రం




శ్రీనివాస్ హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ, అన్ని దానాలలో కన్నా రక్తదానం గొప్పదని రక్తం దానం చేయడం వల్ల ఒక నిండు ప్రాణం నిలబడుతుందని రక్తదానం పై అపోహలు అనవసరమని ఎవరైనా రక్తదానం చేయవచ్చునని వారు తెలిపారు. రాబోయే రోజుల్లో వాసవి వనిత క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మహాత్మాగాంధీ బాటలో నడవాలి


**చౌటుప్పల్ జనవరి 30(నినాదం న్యూస్ )**మహాత్మాగాంధీ బాటలో ప్రతీ ఒక్కరూ నడవాలని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాంధారి ప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక గాంధీ పార్కులోని మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీని ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయి అన్నారు. యువత గాంధీ ని ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలు



అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉజ్జిని మంజుల. కోశాధికారి పోలోజు శ్రీలత శ్రీనివాస్ చారి. ఉపాధ్యక్షురాలు బొబ్బిళ్ళ సంధ్య, ప్రతినిధులు వనం మమత రాజు, ముటుకుల్లోజు నీరజ ప్రభాకర్, విశ్వనాధుల ఝాన్సీరాణి,యానాల రాధిక. మునుకుట్ల పద్మావతి, కాసుల కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

# మోతె తహసీల్దార్ సస్పెండ్

**కోదాడ/మోతే,జనవరి 30 (నినాదం న్యూస్):** అక్రమంగా పౌతి చేసిన మోతె తహసీల్దార్ సంఘమిత్రను సస్పెండ్ చేస్తూ ,కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజుని విధుల నుండి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తొలగించారు. అక్రమ పట్టా మార్పిడి పై సూర్యాపేట ఆర్ డి ఓ విచారణ చేసి నివేదికను కలెక్టర్ కు అందించారు. విచారణలో చివ్వేంల మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన మట్టపల్లి వెంకటాచలం కరోనా సమయంలో మరణించారని అతనికి మోతెలో 7.10 ఎకరాలు భూమి ఉందని, అతనికి ఇద్దరు భార్యలు ఉండగా మొదటి భార్య మరణించగా రెండవ భార్య




పూలమ్మ ని రెండవ పెళ్ళి చేసుకున్నారని మొదటి భార్యకి రమణ, సైదమ్మ ఇద్దరు కూతుర్లు ఉన్నారని, రెండవ భార్యకి రఘు అనే కుమారుడు ఉన్నారని రెండవ భార్య కుమారుని పేరిట కుటుంబ సభ్యుల సర్టిపికెట్ ఉన్నప్పటికీ, ఆ భూమి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో మార్టిగేజ్ చేసినప్పటికి అక్రమంగా మొదటి భార్య కుమార్తెలు సైదమ్మ,రమణ పేరిట మాత్రమే పౌతి ద్వారా అక్రమంగా పట్టా మార్పిడి చేసారని , విధుల పట్ల బాధ్యత రహితంగా వహించిన మోతె తహసీల్దార్ సంఘమిత్ర ను, కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజుని నిధులనుండి తొలగించారు.

## నాగంపేట గ్రామపంచాయతీ లో నిధుల గోల్ మాల్

**-విచారణ చేపట్టిన జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్**



**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో నిధుల గోల్మాల్ పై డిఎల్పిఓ పాత శ్రీనివాస్ గురువారం విచారణ చేపట్టారు. జమ్మికుంట మండలం నాగంపేట గ్రామ పంచాయతీ లో గతంలో విధులు నిర్వహించిన కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డాడని అదే గ్రామానికి చెందిన కటుకోజ్వల శ్రీనివాసచారి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఇల్లందకుంట మండల కార్యదర్శిగా ఇల్లందుల శ్రీనివాస్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గురువారం నాగంపేట గ్రామంలో డి ఎల్ పి ఓ పాత శ్రీనివాస్ ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు. గతంలో విధులు నిర్వహించిన ఇల్లందుల శ్రీనివాసును అదే గ్రామానికి చెందిన కటుకోజ్వల శ్రీనివాసచారి సమాచార హక్కు చట్టం కింద నిధుల దుర్వినియోగానికి సంబంధించిన వివరాలు ఇవ్వాలని తెలిపినప్పటికీ తాను ఇవ్వకుండా జాప్యం చేశాడని ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి కాకుండా గతంలో పనిచేసిన శ్రీనివాస్ సమాధానం చెప్పడం పట్ల జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. విచారణ నివేదికను తయారుచేసి ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు డి ఎల్ పి ఓ పాత శ్రీనివాస్ తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పిఎంకె ఫౌండేషన్ చేయూత

**- బాధిత కుటుంబాలకు బియ్యం, నగదు పంపిణీ**



**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ తో పాటు నగదు అందజేశారు. మండలం లోని కోరపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి గురువారం రోజున పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు పుల్లూరి ఓదెలు కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు 2500 నగదు ను అందించారు.అదేవిధంగా గ్రామానికి చెందిన పింగిలి శ్రీకాంత్ కూతురు లక్కీ ఇటీవల అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ ,గండి రంజిత్ కుమార్ గౌడ్ ,గిరవేన రాజయ్య, యాదవ్ గిరవేన బిక్షపతి యాదవ్, బండారి శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత..!!

**గోదావరిఖని జనవరి 30 (నినాదం న్యూస్):** ఆయిల్ ట్యాంకర్స్ డ్రైవర్స్ కి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన రామగుండం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కే సంతోష్ రెడ్డి. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో గురువారం హిందుస్థాన్ పెట్రోలియం బంకు కుందనపల్లిలో డ్రైవర్లకు రోడ్డు భద్రత పై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామగుండం ఎంవిఐ కే సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం త్రాగి వాహనాలను నడపరాదని, రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ సిగ్నల్ లను తప్పక పాటించాలన్నారు.

## పేదల ఆరోగ్యానికి అండ
# సీఎం సహా నిధి

- లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య
- రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



**చేవెళ్ల జనవరి 30(నినాదం న్యూస్):**
పేద బడుగు బలహీన వర్గాలకు అపన్న హస్తం సీఎం సహాయ నిధి అని స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంధాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారాక్ ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య,రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదల వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తూ ఆదుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ సర్దార్ నగర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి పెంటయ్య గారు, ఇంచార్జ్ ఎమ్మార్వో కృష్ణయ్య గారు,ఎంపీడీఓ అపర్ణ , మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో
## మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 230, నినాదం న్యూస్:**
మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను 8 ఇంక్లైన్ కాలనీలో ఆర్యవైశ్య మహాసభ పట్టణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. స్థానిక మహాత్మా గాంధీ నగర్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అల్లంకి లచ్చయ్య హాజరై గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు అరటి పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అనంతుల రాజు, చంద్ర ప్రకాష్, సంకీస సతీష్ కుమార్, తాటిపల్లి దేవయ్య, కోలేటి సంపత్, గుండ అశోక్, రాచర్ల సత్యనారాయణ, నగునూరి సత్యనారాయణ, కైలాస సాంబమూర్తి, కొత్త సత్తయ్య, చిట్టి మల్ల రమేష్ లు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే గ్రాండ్ టెస్

- కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో అనేక ప్రజా చైతన్య కార్యక్రమాలు
- టిపిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్



**కోదాడ, జనవరి 30 (నినాదం న్యూస్):**
ప్రజా సమస్యలపై మంచి కథనాల ద్వారా వెలుగులోకి తెస్తూ వాటిని పరిష్కరించడం తోపాటు, ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలను కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా గత కొన్ని సంవత్సరాలగా నిర్వహించడం అభినందనీయమని,టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్‌లు అన్నారు.గురువారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను వారు విడుదల చేసి మాట్లాడారు. ఈ సంద ర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యార్థుల్లో అంతర్గతంగా ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు ఎంతో దోహదపడ తాయని అన్నారు .టాలెంట్ టెస్టులు రాయడంతో విద్యార్థులకు పరీక్షా అంటే భయాందోళనలు దూరమ వుతాయి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యార్హత లతో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అందరూ పేదవారని పేదరికంలో పుట్టడం తప్పు కాదని పేదరికంలోనే చనిపోవడం తప్పు అవుతుందని విద్యార్థులు చదువును ఆయుధంగా మలుచుకొని పేదరికం జయించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా విద్యార్థులకు అందిస్తున్న మార్గదర్శకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు కాగా ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవ తరగతి టాలెంట్ టెస్ట్‌కు కోదాడ నియోజకవర్గం నుండి అన్ని మండలాల నుండి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సుమారు వందమందికి పైగా హాజరయ్యారు...

గ్రాండ్ టెస్ట్ ముగిసిన అనంతరం కీ పేపర్ ను కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ విడుదల చేశారు.కోదాడ ఎలక్ట్రానిక్ అధ్యక్షులు పడిశాల రఘు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కళాశాల సీఈఓ ఎస్ఎస్ రావు, త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ సిరికొండ శ్రీనివాస్, టియు డబ్ల్యు జే 143 జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్ రావు, టి యు డబ్ల్యు జే హెచ్ 143 స్టేట్ కౌన్సిల్ మెంబర్ బంకా వెంకటరత్నం, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మాతంగి సురేష్ ,ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, ప్రెస్ క్లబ్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కొలిచలం నరేష్,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్ పూర్ణచంద్రరావు, తంగళ్ళ పల్లి, లక్ష్మణ్ తోటపల్లి నాగరాజు, చీమ శేఖర్, వాసు, శ్రీకాంత్, నజీర్, సత్య రాజు సునీల్. నాగేంద్రబాబు, సతీష్ పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 7న హైదరాబాద్‌కు లక్షల డప్పులతో కదలిరండి

**మంథని జనవరి 30( నినాదం న్యూస్):**
మంథని మండలంలోని ఆరిందా మల్లారం వెంకటాపూర్ బట్టుపల్లి కాన్సాయిపేట్ అడవి సోమనపల్లి గ్రామాల్లో మాదిగ వాడల్లో మంథని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం వాడవాడ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహా జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్లో నిర్వహించే లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించే దిశగా గ్రామ గ్రామం నుండి ప్రతి ఇంటి నుండి మాదిగ సోదరీ సోదరీమణులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసి భవిష్యత్ తరాల జాతి ప్రయోజనాలు కాపాడాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మంథని చందు జిల్లా అధికార ప్రతినిధి పొట్ల రమేష్ ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు



అక్కపాక సంపత్ బూడిద శంకర్ బూడిద తిరుపతి మంథని లింగయ్య గాడేపు బానేష్ డప్పు కళాకారుల సంఘం డివిజన్ అధ్యక్షుడు ఆరెపల్లి నాగరాజు మాజీ సర్పంచ్ కాసిపేట సాంబయ్య వివిధ గ్రామాల కు చెందిన మాదిగ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు గాంధీజీ

**మంథని జనవరి 30 (నినాదం న్యూస్):**

ఆంగ్లేయుల పాలన నుండి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు జాతిపిత గాంధీజీ అని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలు, శాసన సభ్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గురువారం మంథని లోని మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ జీ విగ్రహానికి పూలమాల వేసి నివాలలు ఆర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సత్యం, అహింస గాంధీ నమ్మే సిద్దాంత మూలాలని, అన్యాయాలకు సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అతని ఆయుధాలని కొనియాడారు. ఒక్క రక్తపు బొట్టు చిందకుండా శాంతియుతంగా స్వాతంత్ర్యం తీసుకువచ్చిన ఘనత గాంధీజీది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంథని శ్రీనివాస్, మంథని పట్టణానికి చెందిన వైశ్య పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ హామీలపై గాంధీ విగ్రహానికి వినతిపత్రం

**ధర్మారం జనవరి 30 (నినాదం న్యూస్)**

ధర్మారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫల అమ్మాయితోందని రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు పార్టీ తరపున నిరసన కార్యక్రమాలు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చి అలవికాని హామీలను ప్రజలకు ఇచ్చి నెరవేర్చలేకపోతుందని అలాగే ఇచ్చిన హామీల పై రకరకాల కొర్రీలు పెట్టి నెరవేర్చలేక ప్రజలను మోసం చేస్తుందని ఇప్పటి వరకు ప్రజలకు ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోతుం దని, అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ముత్యాల బలరామిరెడ్డి సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు పుస్కూరి జితేందర్ రావు, వైస్ చైర్మన్ రాజమల్లయ్య,

టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచూరి శ్రీధర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ పాకాల రాజన్న పెంచల రాజేశం మిట్ట తిరుపతి మాజీ ఎంపిటిసి తుమ్మల రాంబాబు, కూరపాటి శ్రీనివాస్ వివిధ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధికి వారధిగా ఎల్లవేళలా

# ప్రజలకు అండగా ఉంటాను

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**పెద్దపల్లి రూరల్ జనవరి 30(నినాదం)**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కె.జి.న్.ఫంక్షన్ లో గురువారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిధిగా హాజరై నాయకులకు, కార్యకర్తలకు,పలు సూచనలు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ, రైతుల పొలాలు తడిస్తే నా కడుపు నిండినంత సంతోషం అవుతుందని, అందుకే టేలాండ్ ప్రాంతాలకు శాశ్వతంగా తాగునీరు అందించేం దుకు పత్తిపాక రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుంది. ప్రభుత్వం కూడా పత్తిపాక రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం సానుకూలంగా ఉంది.కాల్వ శ్రీరాంపూర్ హుస్సేన్ మియా వాగుకు నిరంతరం సాగునీరు అందిస్తాను అన్నారు.అదేవిధంగా పెద్దపల్లి బస్సు డిపో ఏర్పాటుకు సహకరించిన సి.ఎం. రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పెద్దపల్లి లో 50 పడకల ఆసుపత్రి ని 100 పడకలు చేయడం జరిగింది అన్నారు.ఎం.ఆర్.ఐ,ఇతర సేవలు త్వరలో ఈ ఆసుపత్రి లో జరుగుతాయి అన్నారు.కాల్వశ్రీరాంపూర్ నుంచి పొత్కపల్లి,గుంపుల,తనుగుల రోడ్ పనులకు నిధులు మంజూరు కాగా పనులు నడుస్తున్నాయి అన్నారు. వెన్నంపల్లి రింగ్ రోడ్డుకు 7 కోట్లు మంజూరు చేశానని త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. హుస్సేన్ మియా వాగు ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు నాతోపాటు సారయ్య గౌడ్ కూడా అహర్నిశలు కృషి చేస్తున్నారు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ లో గతంలో 30 పడకల ఆసుపత్రి ఉండగా బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరు పడకలుగా మారిందని ఈ విషయంపై సీఎం దృష్టికి తీసుకు పోయానని త్వరలో 30 పడకల ఆసుపత్రి అవుతుంది అన్నారు. కిష్టంపేట లో మానేరు పై బ్రిడ్జి కట్టేందుకు కూడా సీ.ఎం.రేవంత్ రెడ్డిని కలవడం జరిగిందని, బ్రిడ్జి మంజూరుకు నిధులు తప్పకుండా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.మానేరులో గుంటి మడుగు లో చెక్ డ్యామ్ కట్టాలని రైతుల ఆకాంక్షను గత 30 ఏళ్లుగా చూస్తున్నానని,అప్పటి ఐడీసీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి గుంటిమడుగు ఎత్తిపోతల పథకం కు నిధులు మంజూరి చేయించే దశలోనే అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అడ్డుపడ్డాడని ఈద శంకరన్నే నాకు స్వయంగా చెప్పడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.గుంటి మడుగు ప్రాజెక్టు కోసం తప్పకుండా కృషి చేస్తాను అన్నారు.14 రోజులు 280 కిలోమీటర్లు ఈ నియోజకవర్గంలో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నానని ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం 13 నెలలోనే 1000 కోట్ల నిధులు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో తీసుకు రావడం జరిగింది అన్నారు.కార్యకర్తలు ఒక్కతాటిపై ఉండి కాంగ్రెస్ పెట్టిన పలు పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్లు మినిపల ప్రకాష్ రావు,రామిడి తిరుపతి రెడ్డి,ఈర్ల స్వరూప,మరియు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,మాజీ జడ్పీటీసీ లంక సదయ్య,మండల అధ్యక్షులు గజనవేన సదయ్య,సింగిల్ విండోచైర్మన్ చదువు రాంచంధర్ రెడ్డి, సబ్బానీ రాజమల్లు,తుల మనోహర్ రావు,%వీణ% మునీర్,పులి ఇంద్రకరణ్ రెడ్డి,బంగారి రమేష్,సోనాయిటెంకం శివ,సునీల్ రావు,మాదాసు సతీష్,మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్

### ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హమిలకు కాంగ్రెస్ పాతరేసింది - రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని జనవరి 30 (నినాదం న్యూస్):**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అమలుగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని... వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, హామిలను అమలు చేసేలా మహత్ముడు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి ప్రసాదించాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. 420 హామీలు %-% 420 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనకు నిరసనగా, మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని పట్టణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు ఏవేవో కొర్రీలు పెట్టి లబ్దిదారులను తగ్గించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మహాత్మునీ అడుగుజాడల్లో కేసీఆర్ స్వరాష్ట్రాన్ని సాధించి, మహత్ముని ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పార్టి పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించారన్నారు. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టి తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, !అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దింది తొలి సిఎం కేసీఆర్ న్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోంది. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నా రన్నారు. ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలని, ఈ దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వానికి దారి చూపించాలని, ఈ చేతకాని కాంగ్రెస్ సర్కారుకు బుద్ధి ప్రసాదించాలని ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని మహత్మున్ని వెడుకున్నారు. ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి మాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ గాధం విజయ కల్వచర్ల కృష్ణ వేణి



బాదే అంజలి శివకుమార్ నాయకులు నారాయణదాసు మారుతి బోడ్డు రవీందర్ బోడ్డుపల్లి శ్రీనివాస్ రాకం వేణు అచ్చే వేణు తోట వేణు సట్టు శ్రీనివాస్ బొబ్బలి సతీశ్ తోకల రమేష్ ఇరుగురాళ్ల శ్రావన్ జిమ్మిబాబు ఆడప శ్రీనివాస్ వెంకన్న కోడి రామకృష్ణ ముద్దసాని సంధ్యా రెడ్డి వెంకటస్వామి కిరన్ జీ శంకర్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలతో.. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి30,(నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా డిఆర్ డిఓ వారి సహకారంతో గురువారం అలియాబాద్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ లాల్ సింగ్ అలియాబాద్ గ్రామ పంచా యతీ పరిధి స్వయం సహాయక సంఘాలతో సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి ఆర్‌బిఐఏ ఎజిఎం లక్ష్మీ శ్రావ్య, ఎల్ డిఎంసి శివ ప్రసాద్ అధ్యక్షత వహించారు. జిల్లాలోని వి ఓ ఏ లు, సిసి, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లతో పాటు 30 స్వయం సహాయక సంఘాల నుండి దాదాపు 80 మంది సభ్యు లు హాజరయ్యారు. ఆర్‌బిఐ ఎజిఎం సభ్యులతో సంభాషించి సమూహాల నిర్వహణ పురోగతి గురించి చర్చించారు. గ్రామ పంచా యతీ పరిధి అన్ని స్వయం సహాయక సంఘాలను అభివృద్ధి చేయడానికి సభ్యులకు అవసం మైన శిక్షణతోపాటు స్వయం సహాయక సంఘాల అనుసంధానాలు, క్రమం తప్పకుండా స్వయం సహాయక సంఘాల సమావేశాలను అమలు చేయడం గురించి ఎల్ డిఎం వివరించారు.సమావేశంలో పిఎంజేజేబివై , పిఎంఎస్ బి వై, సుకన్య సమృద్ధి యోజన, విద్యా రుణాలు మొదలైన వాటిపై ప్రయో జనాలను సైబర్ నేరాల నుండి రక్షణ వంటి విషయాలను ఎల్ డిఎమ్ వివరించారు.

## నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో సుంకిరెడ్డి పర్యటన



**మహేశ్వరం, జనవరి 30 (నినాదం న్యూస్) :** నేడు (శుక్రవారం) కల్వరకుర్తి నియోజకవర్గంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు ఆమనగల్ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12గంటల నుండి ఆమనగల్ ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. కావున మీడియాకు, అభిమానులు, శ్రేయోభి లాషులు కలవదల్సిన వారు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ పరీక్షలో
# సత్తా చాటిన విద్యార్థులు



**నూతనకల్ జనవరి 30నినాదం న్యూస్** సైన్స్ ఒలంపియడ్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నేషనల్ పరీక్షలు మండల కేంద్రంలోని నాగార్జున పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ గురువారం తెలిపారు. గణితం 10, సైన్స్ 12, ఇంగ్లీష్ 13 సబ్జెక్టు విభాగాలలో విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. హెడ్మాస్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను మరియు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. తమ యొక్క అత్యుత్తమ ప్రోగ్రాం ద్వారా ఇటువంటి విజయాలను భవిష్యత్తులో కూడా సాధిస్తామని తెలిపారు.తమపై విశ్వాసాన్ని ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో గుర్రం యాదగిరి, నైతి ,సౌమ్య, మతిన్, రామన్న, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి



చింతపల్లి,(నినాదం) మండలంలోని వివిధ గ్రామాల్లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘంఆధ్వర్యంలో , మండలం లోని విటి.నగర్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు.గాంధీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తెరెటిపల్లి రాములు, నాయకులు ముచ్చర్ల యాదగిరి, ఊరే కృష్ణయ్య, కొకొండ్ల నారాయణ, వి కే శ్రీనివాస్, తెరటి పల్లి శ్రీనివాస్, చెట్లపల్లి హరిప్రసాద్,ఆగిరి రవి, సురేష్, వంగాల రమేష్, టి .కిషోర్, టిఆర్ఎస్ నాయకులు ఎల్లంకి అశోక్, వందనపు ఆంజనేయులు,ఎండి .ఖాలేద్, బాదేపల్లి నిరంజన్, జిట్ట జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# నానమ్మ ఆనందం కోసమే హత్య పథకం ప్రకారమే మర్డర్



**శవంతో నకిరేకల్ తాటికల్ రోడ్డు మీదుగా ప్రయాణం**

**పరువు హత్య కేసులో ఆరుగురు నిందితుల అరెస్ట్**

**నిందితుల వద్ద నుండి ఎర్టిక వాహనం, కత్తి ప్లాస్టిక్ సంచి తాడు స్వాధీనం**

**విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 29 ( నినాదం న్యూస్) :** మనవరాలు ప్రేమించి కులాంతర వివాహం చేసుకోవడంతో తరచూ బాధపడుతున్న నానమ్మ ను , తల్లి దండ్రుల ను సంతోష పరచాలని తన నానమ్మ కళ్ళలో ఆనందం చూడాలని పథకం ప్రకారమే వడ్లకొండ కృష్ణ అలియాస్ బంటిని హత్య చేసినట్లు నిందితులు అంగీకరించారని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. కోట్ల వంశీ బంటి స్నేహితులు కాగా తన చెల్లెలను వివాహం చేసి తనను మోసం చేయడంతో అదును కోసం ఎదురు చూస్తున్న నిందితులు బైరు మహేష్ ను ఆశ్రయించి బంటిని హతమార్చాలని చెప్పడంతో అతను అంగీకరించాడని తెలిపారు. బైరు మహేష్ బంటికి స్నేహితుడు కావడంతో అతని ద్వారా ఎలాగైనా హత్య చేయాలని పథకాన్ని అమలు చేశారని తెలిపారు. సోమవారం సాయంత్రం బైరు మహేష్ బంటి కి ఫోన్ చేసి సూర్యాపేట పట్టణంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ వద్ద తాను 700 గజాలు స్థలాన్ని కొనుగోలు చేశానని ఆ ప్లాటు ఎక్కడ ఉన్నదో కనుక్కొని హద్దులు తీసి కొలతలు చేస్తే అందులో సగం 300 గజాలు ఇస్తానని నమ్మబలికి మృతుడిని బయటకు తీసుకు వెళ్లినట్లు పేర్కొన్నారు. పార్టీ ముగిసిన అనంతరం బంటి స్కూటీ ఎక్కి ఉండగా వెనకనుండి బైరు మహేష్ తన కుడి చేతితో బంటి మెడను గట్టిగా అదిమి పట్టుకోగా అప్పటికే కంప చెట్లలో మాటు వేసి ఉన్న కోట్ల నవీన్ ,వంశీ బంటి చాతి, కడుపులో తన్ని గొంతు నులిమి హత్య చేశారని అనంతరం శవాన్ని ప్లాస్టిక్ సంచిలో వేసి మూటగట్టి పాతర్ల పాడు గ్రామంలో తన నానమ్మకు బంటి శవాన్ని చూపించి నకిరేకల్ తాటికల్ రోడ్డు మీదుగా నల్లగొండ పట్టణంలోని డంప్ యార్డులో వదిలేసి వద్దామని అనుకున్నారని వీలు పడకపోవడంతో తిరిగి సూర్యాపేట కు తీసుకువచ్చి మూసి కాలువ వద్ద పడేసినట్లు వివరించారు. నిందితులు కోట్ల ,నవీన్ బైరు మహేష్, కోట్ల సైదులు, కోట్ల వంశీ ,నాయనమ్మ బుచ్చమ్మ, నువ్వుల సాయి చరణ్ లను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. నిందితుల నుండి ఏర్టిక వాహనం కట్టి ప్లాస్టిక్ సంచి తాడు ను స్వాధీనం చేసుకుందామని పేర్కొన్నారు. కేసు చేదించడంలో కృషి చేసిన అధికారులను సిబ్బందిని ఆయన అభినందించారు.

## అమర వీరుల త్యాగాలు మరువలేనివి:
## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 30( నినాదం న్యూస్)**అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహానీయులు అహింసనే ఆయుధంగా సన్మార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. అమరవీరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ వారి అడుగుజాడలలో నడవాలని సూచించారు.కార్యక్రమంలో డిఆర్‌డిఓ అప్పారావు,హౌసింగ్ ఈ ఈ ధర్మారెడ్డి, డిపిఓ నారాయణరెడ్డి, డీఈవో డిడబ్ల్యూ ఓ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీజీకి నివాళి

**గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి.**



**కోదాడ, అనంతగిరి, జనవరి 30 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీకి ఘన నివాళి అర్పించారు. గురువారం గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. గాంధీజీని బ్రిటిష్ పాలకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా సహనంతో భరించి చివరకు స్వాతంత్రం సంపాదించి పెట్టారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి ఉపాధ్యక్షులు కృష్ణా నాయక్ వైస్ ఎంపీపీ రామ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్ ,గుర్రం వెంకట రెడ్డి మండల సీనియర్ నాయకులు దేగ కొండయ్య మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాగి నరేష్ త్రిపురవరం మాజీ సర్పంచ్ మందడి రంగారెడ్డి ఈదుల కృష్ణయ్య కిరణ్ రెడ్డి కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల సూర్యం కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సత్తా చాటుదాం

**ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పని చేయాలి**

**ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి.**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి**



**కోదాడ/అనంతగిరి, జనవరి 30 (నినాదం న్యూస్):** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అనంతగిరి మండలంలోని కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో చాటుదామని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు అధ్యక్షతన కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసమునందు గురువారం ముఖ్య కార్యకర్తలు నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గడిచిన 13 నెలలుగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామంలోని నాయకులను కార్యకర్తలను సమన్వయం పరుచుకుంటూ ప్రతి గడపగడపకు తిరిగి క్లుప్తంగా వివరించాలని సూచించారు. ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని, స్థానిక సంస్థలలో అనంతగిరి మండలంలో పూర్తిస్థాయిలో స్థానాలను కైవసం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణా నాయక్, వైస్ ఎంపీపీ రామ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్ గుర్రం వెంకట రెడ్డి, మండల సీనియర్ నాయకులు డేగ కొండయ్య మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాగి నరేష్ త్రిపురవరం మాజీ సర్పంచ్ మందడి రంగారెడ్డి, ఈదుల కృష్ణయ్య ,కిరణ్ రెడ్డి, షేక్ దస్తగిరి ,హనుమంత, వెంకటేశ్వర్లు, ధరావత్ సైదులు ,గద్దె రామారావు గొట్టేముక్కుల బాబురావు, రామకోటయ్య, పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ సిద్ధాంతాలను అచరించాలే..

**మహాముత్తారం, జనవరి 30 (నినాదంన్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ప్రతి ఒక్క విద్యార్థి ఆచరించి జీవితంలో ముందుకు వెళ్లాలని మండల ఎంఈఓ, ములుగుపల్లి జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం పాశం సంజీవరెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ములుగుపల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అహింసే ఆయుధంగా చేసుకుని దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని, ఆయన సిద్ధాంతాలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో మందిని ప్రభావితం చేశాయన్నారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుండే మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్ముడి సూక్తులను, సిద్ధాంతాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల దాసరి రాజేంద్రప్రసాద్, అనిల్ నాయక్, సకరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, చంద్రకళ,పెనుకుల యాదగిరి సుధాకర్ రెడ్డి,వెంకటేష్, ములుగు పల్లి సబ్ హెల్త్ సెంటర్ వైద్యులు డా.కొడిమాల ఉమా వెంకటేష్,ఆశా కార్యకర్తలు డి.శ్రీలత,మమత తదితరులు పాల్గొన్నారు.



# గురుకులలో కనీస వసతులుకల్పించి నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**-ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి సమీర్, చందు.**

**చేవెళ్ల జనవరి 30(నినాదం న్యూస్):** గురుకుల పాఠశాలలో కనీస వసతులు కల్పించి,నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి సమీర్ చందు అన్నారు.గురువారం చేవెళ్ల మండల పరిధిలోని ఊరెళ్ళ గ్రామం పరిధిలో గురుకుల పాఠశాలలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు




ఎండ్.సమీర్ ,చందు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయి కొంతమంది విద్యార్థులు అనారోగ్యాల పాలై చనిపోయిన పరిస్థితి నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలను పరిశీలిస్తున్నమన్నారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలకు నాణ్యమైనటువంటి వంట పదార్థాలు సప్లై చేయాలని అలాగే పరిశుభ్రమైన కూరగాయలు సప్లై చేయాలని వంట గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గురుకుల పాఠశాల పై అధికారుల పర్యవేక్షణ సరే సరే నిరంతరం ఉంచాలని అన్నారు.చేవెళ్ల మండల పరిధిలోని గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయితే తీవ్ర పరిణామాలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎఐ నాయకులు ఇర్ఫాన్ విష్ణు,సాయి, బురాన్త,వజీర్రు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం...

**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన సిలివేరు లక్ష్మి ఆనారోగ్యంతో మృతి చెందగా ఆమె పార్థివదేహాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ సందర్శించి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆయన ఆర్థికసాయం అందజేశారు. అలాగే పత్తిపల్లి గ్రామానికి చెందిన గుండారపు ఉప్పలయ్య గుండె నొప్పితో మరణించగా ఆయన మృతదేహానికి పూలమాల వేసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ, మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అండగా ఉంటారని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, జిల్లా మత్య శాఖ అధ్యక్షుడు కంబాల రవి, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి ,యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కుక్కల నాగరాజు, బండారుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లూట్ల రాజన్న, సీనియర్ నాయకులు కక్కెర్ల అశోక్ , పత్తిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ధరావత్ సారయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అర్షం రఘు, నాగావత్ ప్రతాప్, పోరిక రాజుకుమార్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.ల

## మల్కాజిగిరిలో.. గాంధీకి ఘన నివాళులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి30, (నినాదం న్యూస్): మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తా గాంధీ పార్క్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహత్ముడి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, ఎస్ఆర్ ప్రసాద్ బాబు, సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, ఉమేష్ సింగ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, సానాది శంకర్, ఫరీద్, ఫారుక్, సురేష్ సింగ్, అగమయ్య, బాల్ రాజ్ యాదవ్, కుట్టి శ్రీనివాస్ యాదవ్, సత్య మూర్తి, బ్రమయ్య, పిట్టల నాగరాజు, ప్రభా, ఆశా, ఆర్వ రాజు, సిరిగిరి రాజు, లాస్య చెన్నారెడ్డి, కన్నా, ఇస్తారి, రాజు, తదితరులు పాల్గొన్నారు

### పిడిఎస్ రాష్ట్ర సహాయ
## కార్యదర్శిగా గుర్రం అజయ్

**నర్సంపేట, జనవరి 30(నినాదం )పిడిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గుర్రం అజయ్**




**నర్సంపేట, జనవరి 30(నినాదం )** ఖమ్మం జిల్లా కేంద్రంలో రెండు పి డి ఎస్ యు, ల విలీన సభలో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఆ రాష్ట్ర కమిటీ లో స్థానిక నర్సంపేటకు చెందిన గుర్రం అజయ్ ని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గురువారం ఎన్నుకోవడం జరిగింది. అజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై చూపిస్తున్న నిరంకుషత్వాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం, విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న విప్లవ విద్యార్థి సంఘం పీడీఎస్యు గా చెప్పవచ్చున్నారు.గత మూడు సంవత్సరాలు విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీఎంబర్స్మెంట్, విడుదల చేయకుండా రేవంత్ రెడ్డి తన స్వలభాల కోసం తన అధికార వాంఛ కోసం "6" గ్యారంటీల అమలు చేస్తానని చేయకుండా రాష్ట్ర బడ్జెట్ ను విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తూ ఇప్పటివరకు విద్యారంగంపై సరైన మొత్తంలో బడ్జెట్ను ప్రవేశిక పెట్టకపోవడం సిగ్గుచేటన్నారు.

ప్రైవేట్ కార్పొరేట్ వ్యవస్థలకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ పాఠశాలలపై కళాశాలలపై దూర దృష్టి పెడుతూ ప్రభుత్వ వ్యవస్థను నాశనం చేస్తున్న పరిస్థితి మన కళ్ళముందు అవుపడుతుందన్నారు . ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్ను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం అందించాలని అజయ్ డిమాండ్ చేశారు. లేనియెడల పిడిఎస్యు పెద్ద ఎత్తున అధికార భవనాలను ముట్టడిస్తామని వారు పిలుపునిచ్చారు.

# గాంధీ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



**మంగపేట, జనవరి 30 ( నినాదం న్యూస్ )** : అధికారంలో రాగానే వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు చెప్పి 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మంగపేట మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ మంగపేట మండలంలో అమరవీరుల స్తూపం స్థలం వద్ద గాంధీ చిత్రపటానికి మండల బీఆర్ఎస్ పార్టీ నాయ కులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుడుముల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని, ఎన్నికల్లో విజయం సాధించి, అధికా రంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు ఏవేవో కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. 2021 లో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్య క్రమంలో బట్టి విక్రమార్క పాల్గొన్నారని గుర్తు చేశారు. కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచ నతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆదాయ పరిమితిని సడలించారని గ్రామీణ ప్రాంతంలో ఏడాదికి 60 వేలు నుంచి లక్షన్నర వరకు, పట్టణ ప్రాంతంలో 75 వేలు నుంచి రెండున్నర లక్షల వరకు వార్షిక ఆదాయ పరిమితిని పెంచారన్నారు. రేషన్ కార్డులు జారీ కూడా ఏదో చారిత్రాత్మక కార్యక్రమమని బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఎన్నడూ చెప్పుకోలేదన్నారు. కానీ రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చారిత్రాత్మకమైన కార్యక్రమం అంటున్న ముఖ్యమంత్రి భావదారిద్ర్యం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. బాండ్ పేపర్లు, అఫిడవిట్లు ఇచ్చి మరీ ప్రజలను మోసగించారని, గోబెల్ కూడా సిగ్గుపడేలా అబద్దాలను ప్రచారం చేశారని విమర్శించారు. తెలంగాణ యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రాహుల్ గాంధీ మోహం చాటేసారని, రేవంత్ ప్రభుత్వం మాత్రం ఉద్యోగాలు ఇవ్వండని అడిగిన నిరుద్యోగులను తీవ్రంగా కొట్టి జైల్లో వేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు దాటుతున్న నాలుగో వంతు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికెషన్స్ ని, కోట్ల ప్రజా ధనంతో సభలు పెట్టి తామే ఇచ్చినట్టు అబద్దాలు పలికి ఇప్పటి వరకు వారికీ జాయినింగ్ ఆర్డర్స్ కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేదని, మోసపోయిన ప్రజల తరుపున బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తే 8 నెలలకు కొందరికి మాత్రమే రుణ మాఫీ చేశారాణి అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కరో నా, లాక్ డౌన్, నోట్ల రద్దు లాంటి ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని కెసిఆర్ 28,275 కోట్ల రుణమాఫీ చేశారన్నారు. రైతు భరోసాకు15 వేలు, రైతు కూలీలకు 12 వేలు అని ఇప్పుడు రైతు భరోసా 12 వేలు అంటూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26 కు ఇస్తామని ఇప్పుడు మళ్ళీ మార్చి 31 కి అంటూ దాటవేస్తున్నారని అన్నారు. అసలు మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు, వైఫల్యాలను ప్రజ లు గమనిస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మంగపేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, బీ ఆర్ ఎస్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుర్బన్ ఆలీ, జిల్లా మహిళ నాయకురాలు కొమరం ధనలక్ష్మి, మహిళ మండల అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, కాటూరి సుగుణ, అనురాధ, పీఏసీఎస్ డైరెక్టర్లు అచ్చె సత్యనారాయణ, సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, సింగరిబోయిన నర్సయ్య, పార్టీ నాయకులు గాదె శ్రీనివాస్ చారి, పబ్బోజు సత్యనారాయణ చారి, ఈదునూరి రవీందర్, చల్లగురుగుల తిరుపతి, మార్పుల వెంకట్ రెడ్డి, మలికంటి శంకర్, నిమ్మగడ్డ ప్రవీణ్, హు స్సేన్, అయూబ్, ఇంతియాజ్ ( భుట్టో), అన్వర్, పంజాల సత్యం, పంజాల సత్యనారాయణ, గుడిసేవ నాగేశ్వరావు, కర్రి శ్రీను, బత్తుల వెంకన్న, కొంకతి బిక్షపతి, మాటూరి సోమయ్య, కుంజ వెంకటేశ్వర్లు, గంగుల శ్రీను , రావుల రమణ, చంద్రరావు, పండా శ్రీనివాస్, పుల్లారావు , మునిగాల సాంబులు, పొదేం రాంబాబు, పగడాల వెంకట్ రెడ్డి ,యూత్ నాయకులు ముప్పారాపు సందీప్, సుంకోజు ప్రశాంత్ , బోడ ప్రసాద్, లంజపల్లి సారయ్య , ఆది, సోషల్ మీడియా వారియర్స్ బీస సాంబయ్య, గుడివాడ శ్రీహరి, పూజారి సతీష్, మునిగాల నరేష్, బియ్యని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## -420 రోజుల కాంగ్రెస్ మోసపూరిత పాలన.

**-ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని,**

**-మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి వినతి పత్రం.**

**-స్థానిక సంస్థలలో ఎన్నికల కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదు.**

**-డీసీఎంస్ చైర్మెన్ పెట్లోళ్ల కృష్ణ రెడ్డి.**



**చేవెళ్ల జనవరి30(నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 420 రోజులైనా, ఎన్నికలను ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 420 రోజుల పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని తలారం గ్రామం లోని మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారమే పరమావదిగా అలవికాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తి అవుతున్న,ఆచరణలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫమయ్యిందని, మహాత్మా గాంధీ వర్ధంతి సందర్బంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి గాంధీ జీ మంచిబుద్ది ప్రసాదించాలని అయన విగ్రహానికి మెమోరాండం అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ కుటుంబాలతోపాటు యావత్ రైతాంగం నిరుపేద కుటుంబాలను రోడ్డుపైకి లాగిందన్నారు గ్రామాల అభివృద్ధి మరియు పట్టణ అభివృద్ధిని విస్మరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ వంగ శ్రీధర్ రెడ్డి, ఉరడి రాంప్రసాద్ రమగౌడ్, బ్యాగరి సుదర్శన్,తోట చంద్రశేఖర్,మాణిక్య రెడ్డి,జైపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి,పృథ్వీ,ఆసిఫ్ మండల పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు,రైతులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**తక్షణమే బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి.**

**కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కనగాల వీరయ్య**



**కోదాడ/అనంతగిరి, జనవరి 30 (నినాదం న్యూస్):** కేంద్ర మంత్రి హెూదాలో ఉండి ప్రజా యుద్ధనౌక గద్దర్ పై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అనంతగిరి మండలం ఖానాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కనగాల వీరయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ... గద్దర్ ఈ దేశంలో ఉన్న మెజారిటీ ప్రజలైన బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పోరాటం చేశారని అన్నారు. గద్దర్ తన జీవితాన్ని ప్రజల కోసం త్యాగం చేశారని, తన సొంత లాభం కోసం తన కుటుంబం కోసం ఎప్పుడు జీవించలేదని తెలిపారు.గద్దర్ అంటేనే ప్రతి పేదవాడి గుండె చప్పుడు అని, సమాజంలో అణచివేతకు గురైన వారి గుండెలో చిరస్థాయిగా బండి సంజయ్ బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలు చేసుకుంటూ ప్రజలలో కుల, మత విద్వేషాలు రెచ్చగొడుతూ పరిపాలన చేయడం సిగ్గుచేటు అని బిజెపి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. గద్దర్ కు ఇలాంటి అవార్డులు,రివార్డులు తన కాలుగోటికి సరిపోవు అని తెలిపారు.బండి సంజయ్ గద్దర్ ను విమర్శించే స్థాయి లేదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గద్దరన్న చేసిన త్యాగం గురించి తెలుసుకోవాలి అన్నారు. నిస్వార్ధంగా బ్రతుకుతూ సమ సమాజ స్థాపన కోసం గద్దరన్న ఎంతో కృషి చేశాడని అన్నారు.బండి సంజయ్ గద్దర్ కు, వారి కుటుంబానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# కంటోన్మెంట్ పరిధి సమస్యల పరిష్కారం కోసం

**బోర్డు అధికారులతో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమావేశం**





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవరి30,(నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజక వర్గం పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కంటోన్మెంట్ బోర్డ్ అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎన్ వి నంజుందేశ్వరతో బొల్లారం లోని కార్యాలయం లో సమావేశమయ్యారు. ఈ సమావేశం లో కంటోన్మెంట్ సర్వీస్ ఛార్జులు, మౌలిక సదుపాయాల కల్పన, రోడ్డు విస్తరణ పనులు డిఫెన్స్ లాండ్స్ బదలు ప్రక్రియ లో రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన 300 కోట్లకు సంబంధించి వాటి పనుల గురించి చర్చించారు. అదేవిధంగా కొన్ని టెంపుల్స్ లో ఎంట్రీ ఇవ్వకపోవడం సంబంధించిన విషయాలు పూర్తిస్థాయిలో మాట్లాడడం జరిగింది. అలాగే ఎలవెటెడ్ కారిడార్ లో బాగంగా మెట్రో పొడిగింపు జూబ్లీ బస్టాండ్ నుండి శామీర్ పేట్ వరకు, సికింద్రాబాద్ ప్యారడైజ్ నుండి మేడ్చల్ వరకు జరిగే పనుల పైన మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్ , కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షురాలు నర్మదా మల్లికార్జున ఇతర నాయకులు ఉన్నారు.

### ఆధునిక హంగులతో

# “చేవెళ్ల బస్టాండ్”

**బస్టాండ్ పనులను త్వరగా పూర్తి చేయండి: ఎమ్మెల్యే కాలే యాదయ్య.**



**చేవెళ్ల జనవరి30(నినాదం న్యూస్):**ఆధునిక అంగులతో నిర్మిస్తున్న నూతన బస్టాండ్ పనులను త్వరగా పూర్తిచేయాలని శాసనసభ్యులు కాలే యాదయ్య పేర్కొన్నారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న బస్టాండ్ పనులను స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల పట్టణ కేంద్రంలో 6 కోట్ల నిధులతో నిర్మిస్తున్న నూతన బస్టాండు పనులు దాదాపు పని మొత్తం పూర్తయింది త్వరలో దీనిని ప్రజలకు అందుబాటులో తెస్తామని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సదుపాయాలు ఏర్పాటు, ఆధునిక హంగులతో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.చేవెళ్ల ప్రజల రవాణా సౌకర్యలను దృష్టిలో ఉంచుకుని, నిర్మాణంకొరకు హెచ్ఎండిఏ వారు 6 కోట్ల నిధులు ఇచ్చారని, హెచ్ఎండిఏ వారికి ప్రత్యేక్య ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పి సిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి వ్యవసాయ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి గుడిమల్కాపూర్ మార్కెట్ డైరెక్టర్ పాండు యాదవ్ చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## లైసెన్స్ లేకుండా బస్సులు నడుపుతున్న వారికి పై చర్యలు తీసుకోండి

**- సిఐటియు జిల్లా నాయకులు అల్లి దేవేందర్, యూనియన్**



**మండల అధ్యక్షుడు కిష్టయ్య.**

**చేవెళ్ల జనవరి30(నినాదం న్యూస్):**హెవీ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా స్కూల్ బస్సులు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు అల్లి దేవేందర్, యూనియన్ మండల అధ్యక్షులు కిష్టయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ యూనియన్ సమావేశం,ను సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలలో హెవీ డ్రైవింగ్ లైసెన్సులు లేకపోయినా వారితో బస్సులు నడిపిస్తున్నారని అలాంటి స్కూల్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని చేవెళ్ల స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ మండల కమిటీ చేవెళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు దేవేందర్ స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కిష్టయ్య మాట్లాడుతూ చేవెళ్ల మండల కేంద్రంలో కొన్ని పాఠశాలలు హెవీ డ్రైవింగ్ లైసెన్సులు లేకపోయినా వారితో బస్సులు నడిపించడం వల్ల ప్రమాదాలు జరిగితే డ్రైవర్ల అందరికీ చెడ్డపేరు వస్తుందని పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులకు తీవ్రని అన్యాయం చేసిన వారం అవుతామని అన్నారు కాబట్టి యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో డ్రైవర్లందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి చేవెళ్ల పోలీస్ స్టేషన్లో, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈలాంటి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి వెంకటయ్య రమేష్ వినోద్ హరికృష్ణ పాండు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ వర్ధంతిని మరిచిన కాంగ్రెస్

**చేవెళ్ల జనవరి 30(నినాదం న్యూస్):** చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ మర్చిపోయిన చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు. జనవరి 30 గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు మార్చిపోవడంతో పలువురు కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవ రోజు మహాత్మా గాంధీ విగ్రహం పెట్టి జాతీయ జెండా ఎగురవేసి నాయకులు ఆయన వర్ధంతి చేయకుండా 26 రోజు వేసిన దండ, పాత కొబ్బరి చిప్పతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ ఫోటో దర్శనమిచ్చింది. కాంగ్రెస్ కార్యాలయంకు వచ్చిన పలువురు గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు మర్చిపోయి అవమానించారని పలువురు గుసగుసలాడుకున్నారు.

# అవినీతిలో కూరుకుపోయిన ఉపాధి హామీ పథకం

**- అధికారుల పర్యవేక్షణ లోపం**

**- పక్కదారి పట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం**

**- అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ లను సస్పెండ్ చేయాలి.**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య**



**డోర్నకల్ /మరిపెడ జనవరి 30(నినాదం న్యూస్ ):** మరిపెడ మండలం నీలికుర్తి, ఎల్లంపేట గ్రామాలలో పనులలో జరిగిన అవినీతి అక్రమాల బాధ్యులపై చర్యలు చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,సిపిఎం మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విలేకరుల సమావేశంలో గత 15 రోజులుగా 2023 ఏప్రిల్ నుండి సంవత్సరం వరకు జరిగిన పనులపై అధికారులు సోషల్ ఆడిట్ నిర్వహించారు.వివిధ గ్రామాల్లో ఉదయం 11 గంటలకు గ్రామాల్లో ఉపాధి కూలీలు లేక ఆడిట్ నిర్వహించడం ఏమిటని నీలికుర్తి గ్రామంలో ఉద్యోగాలు,వ్యాపారాలు చేసుకునే పేర్ల మీద మస్టర్ లో హాజరులు వేసి 60 లక్షలాది రూపాయలను అక్రమంగా ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని ఆ గ్రామ సభలో తేలింది.కొంతమంది సంతకాలను ఫీల్డ్ అసిస్టెంట్ వేసుకొని వారికి తెలియకుండానే బిల్లులు తీసుకోవడం జరిగిందన్నారు.ఒకే కుటుంబానికి ఐదు జాబు కార్డు ఇప్పించాడు జరిగిన ఆడిట్లో కొత్త జాబ్ కార్డు ఇప్పిస్తానని గ్రామంలో ప్రజల వద్ద ఒక్కొక్కరి దగ్గర 500 రూపాయలు తీసుకున్నాడు. గ్రామపంచాయతీలో కొత్త మొక్కలు నాటకుండానే అక్రమంగా బిల్లులు తీసుకున్నాడు.ఒకటి రెండు రోజులకు పనికి వెళ్ళిన వారికి ఐదు రోజులు హాజరు వేసి ఆ డబ్బులు తానే తీసుకోవడం జరిగిందని ఆ గ్రామసభలో చెప్పారు.గుండెపుడి గ్రామంలో ఉపాధి పనుల్లో పని చేసిన వారి కాకుండా పని చేయని వారికి మాస్టర్ లో హాజర్ లేసి డబ్బులు చెల్లిస్తున్నాడు.కొత్త జాబ్ కార్డు ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. ఇలాంటి వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ లపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని పక్షంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న,సిపిఐ మండల నాయకులు లబ్ధిదారులు గాద గాని సత్తయ్య,ఆదిముల్లా ఉపేంద్ర, ఆదిముల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బీఆర్ఎస్‌కు లేదు...

## - మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ప్రజా సంక్షేమం కోసం ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా అన్నారు. ములుగు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలోనే కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజా పాలన అందిస్తుందన్నారు. ఈ ప్రజాపాలనతో పాటు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గు చేటు అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు ఒక్కటి అయినా పూర్తిగా అమలు చేశారా అని ఆయన ప్రశ్నించారు. 10 లక్షల ఉద్యోగాలు ఇస్తామని బోగస్ మాటలు చెప్పారని, దేశంలో పేదరికమే లేకుండా చేస్తామని చెప్పి పెద్ద పెద్ద వ్యాపారవేత్తలకు మాత్రమే అండగా ఉన్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే దళిత ముఖ్యమంత్రి చేస్తా అన్న మాట తప్పారని, పేద దళితులకు 3 ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం,రుణ మాఫీ, ప్రతీ పేదవాడికి డబుల్ బెడ్ రూం కట్టిస్తామన్న హామీలు ఏమయ్యాయని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు దళిత బంధు ఇస్తామని దళితులను మోసం చేశారని విమర్శించారు. ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా ఈనాడు ప్రతి హామీని అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, వైస్ చైర్మన్ మర్రి రాజు యాదవ్, జిల్లా మత్య శాఖ అధ్యక్షుడు కంబాల రవి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, మాజీ ఎంపీటీసీ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## 420 హామీలు...

# 420 రోజులు

### గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకుల వినతి పత్రం



**మహాదేవపూర్, జనవరి 30, ( నినాదం న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన 420 హామీలు నెరవేర్చలేదని నిరసిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశానుసారం జరిగిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలకిచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు అలీమ్ ఖాన్, జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, టౌన్ అధ్యక్షుడు కూరతోట రాకేష్, యూత్ అధ్యక్షుడు రేవెల్లి రాజశేఖర్, ఎడపల్లి మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, బాపూరావు, చిలుక రమేష్, గట్టయ్య, రమేష్, మల్లేష్ తో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఊరేగింపుతో దున్నపోతుకు

# అంత్యక్రియలు...

కోదాడ/అనంతగిరి,జనవరి 30( నినాదం న్యూస్) :అనంతగిరి



మండలంలోని గోల్ తండా గ్రామంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. గ్రామంలో ఓ దున్నపోతు చనిపోయింది. దీంతో ఈ ఆంబోతుకు గ్రామస్థులంతా కలిసి గౌరవ మర్యాదలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఆ దున్నపోతు చనిపోవడం పట్ల గ్రామస్తులంతా కన్నీరు మున్నీరయ్యారు. తమ కుటుంబ సభ్యుడు మరణిస్తే ఎంతటి ఆవేదన చెందుతారో ఈ జంతువు పోతే కూడా అంతలా భావోద్వేగానికి గురయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గత కొన్ని రోజులుగా అస్వస్థతకు గురైందని, గురువారం నీటి కోసం కాలువలోకి దిగి పైకి ఎక్కలేక మృతి చెందిందని తెలిపారు.దీంతో ఊరంతా ఏకమై తమతో మమేకమైన ఆ ఆంబోతుకు ఘనంగా తుది వీడ్కోలు పలికారు. ట్రాక్టర్ ట్రాలీపైకి దాన్ని అతి కష్టంపై ఎక్కించి పసుపు, కుంకుమ చల్లుతూ ఊరు మొత్తం ఊరేగించారు. పలువురు యువత డీజేలు సైతం పెట్టి డ్యాన్సులు చేశారు. దశాబ్దం పాటు ఆ ఆంబోతు తమ ఊరికి చేసిన సేవలను గ్రామస్థులు గుర్తు చేసుకున్నారు.ఆంబోతు మృతదేహాన్ని ఊరేగించి దాన్ని చివరికి ఓ ప్రదేశంలో ఖననం చేశారు.

## నినాదం ఎఫెక్ట్




## నర్సాయిగూడెం జీపీని

# సందర్శించిన ఎంపీఓ

### రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ... పంచాయతీ నిధులపై విచారణ

మంగపేట, జనవరి 30 ( నినాదం న్యూస్ ) : నర్సాయిగూడెం జీపీ నిధులు గోల్ మాల్ ?, పలు పనుల పేరుతో తొంభై వేలు మళ్లింపు, రాజుపేటలోని ఓ ఎలక్ట్రికల్ షాప్ కి చెల్లింపు అంటూ గురువారం నినాదం దిన పత్రికలో వచ్చిన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. ఇందుకు సంబంధించి వివరాలు. నర్సాయిగూడెం గ్రామ పంచాయతీకి కొన్ని రోజుల పాటు ఇంచార్జ్ కార్యదర్శిగా పని చేసిన ఓ కార్యదర్శి గ్రామ పంచాయతీకి చెందిన సుమారు తొంబై వేల రూపాయలను తన ఇష్టం వ(న) చ్చినట్లు చెల్లింపులు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. గ్రామంలో త్రాగు నీరు, గ్రామ పంచాయతీ సిబ్బంది ( ఎంపీడబ్ల్యూ ) జీతాలు, మోటార్ రిపేర్, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ మరమ్మత్తులు, వీధి లైట్లు కొనుగోలు పేరుతో గత నవంబర్ 28వ తేదిన నిధులను పక్కదారి పట్టించినట్లు, ఈ నిధులలో డెబ్బై ఎనిమిది వేల నూట ఎనభై ఎనిమిది రూపాయలకు ఒక చెక్కు, పది వేల రూపాయలకు మరో చెక్కును మండలంలోని రాజుపేటలోని ఓ ఎలక్ట్రికల్ షాప్ పేరుతో చెల్లించి నిధులను మళ్లించినట్లు తెలుస్తుండడంతో ఈ విషయంపై నినాదం దినపత్రికలో గురువారం ప్రత్యేకకథనం వచ్చింది. నినాదం దిన పత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. దీంతో మంగపేట మండల పంచాయతీ అధికారిణి ( ఎంపీఓ ) ఎం.మమత గురువారం నర్సాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంకు వెళ్లి పంచాయతీ రిజిష్టర్లను, రికార్డులను పరిశీలించారు. నర్సాయిగూడెం గ్రామ పంచాయతీకి గతంలో ఇంచార్జ్ కార్యదర్శిగా పని చేసిన ఎట్టి రాంబాబును, ప్రస్తుతం ఇంచార్జ్ కార్యదర్శిగా పని చేస్తున్న టి.సుదర్శన్ ను గ్రామ పంచాయతి నిధులకు సంబంధించి వివరణ అడిగినట్లు తెలుస్తుంది. గతంలో నర్సాయిగూడెం గ్రామ పంచాయతీకి ఇంచార్జ్ కార్యదర్శిగా, ఇంచార్జ్ మండల పంచాయతీ అధికారి(ఎంపీఓ)గా పని చేసిన కె.కిషోర్ కుమార్ నర్సాయిగూడెం గ్రామ పంచాయతీ సిబ్బందికి సంబందించిన వేతనాల కోసం అంటూ వన్ టైం పాస్ వర్డ్ ( ఓటీపీ ) చెప్పుమని తనకు ఫోన్ చేయడంతో తాను కిషోర్ కుమార్ కు ఓటీపీ చెప్పానని ఎంపీఓ మమతకు తాను వ్రాతపూర్వకంగా వివరణ ఇచ్చానని, మండలంలోని రాజుపేటలోని ఓ ఎలక్ట్రికల్ షాప్ పేరుకు చెల్లించిన నిధులకు తనకు ఎటువంటి సంబంధంలేదని నర్సాయిగూడెం గ్రామ పంచాయతీకి గతంలో ఇంచార్జ్ కార్యదర్శిగా పని చేసిన ఎట్టి రాంబాబు నినాదం దిన పత్రికకు వెల్లడించారు.